నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
11 డిసెంబర్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# త్రివిధ దళాల్లో కొలువులు

**దేశ సేవ చేయడానికి అత్యున్నత మార్గం త్రివిధ దళాల్లో చేరడమే అని భావిస్తుంది యువత. ఇటీవల ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో ఆయా విభాగాల్లో పలు ఖాళీల భర్తీకి విడుదలైన వివిధ నోటిఫికేషన్ల వివరాలు సంక్షిప్తంగా....**







## ఏఎఫ్ క్యాట్- 01/2025

**ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఆఫీసర్స్ పోస్టుల భర్తీ కోసం ఏటా నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఏఎఫ్ క్యాట్- 01/2025) ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ నోటిఫికేషన్ విడుదలైంది.**

**మొత్తం ఖాళీలు:** 336

**పోస్టులు:** కమిషన్డ్ ఆఫీసర్స్ (ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ-నాన్ టెక్నికల్, ఎన్‌సీసీ -ఫ్లయింగ్ బ్రాంచీ)

**విభాగాలు:** వెపన్ సిస్టమ్, అడ్మిన్, లాజిస్టిక్స్, అకౌంట్స్, ఎడ్యుకేషన్ తదితరాలు

**పేస్కేల్:** రూ. 56,100-1,77,500/- (లెవల్-10)

**ఎవరు అర్హులు?**

- ఫ్లయింగ్ బ్రాంచీ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత లేదా బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు. అయితే ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ తప్పనిసరిగా చదివి ఉండాలి. ఫైనల్ ఇయర్ డిగ్రీ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత. నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి.
- గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ పోస్టులకు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో విడివిడిగా 50 శాతం మార్కులతో ఉత్తీర్ణతతో పాటు ఏదైనా డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత లేదా బీఈ/బీటెక్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
- ఫ్లయింగ్ బ్రాంచీకి 2026, జనవరి 1 నాటికి 20-24 ఏండ్ల మధ్య, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) బ్రాంచీకి 20-26 ఏండ్ల మధ్య ఉండాలి.
- నిర్దేశించిన శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అవివాహిత పురుష/మహిళా అభ్యర్థులు అయి ఉండాలి.

**శిక్షణ**

- 2026 జనవరి నుంచి హైదరాబాద్ దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ ప్రారంభమవుతుంది. గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్ బ్రాంచీ)కి 62 వారాలు, నాన్ టెక్నికల్ బ్రాంచీకి 52 వారాల శిక్షణ ఇస్తారు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** డిసెంబర్ 31

DECEMBER 31

**వెబ్‌సైట్:** https://afcat.cdac.in

## ఆర్మీలో గ్రూప్ సీ పోస్టులు

**దేశవ్యాప్తంగా వివిధ యూనిట్లలో/డిపార్ట్‌మెంట్లలో ఖాళీగా ఉన్న గ్రూప్ సీ డిఫెన్స్ సివిలియన్ పోస్టుల భర్తీకి సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రిక్రూట్‌మెంట్ సెల్ (ఆర్మీ ఆర్డినెన్స్ క్రాప్స్ సెంటర్) నోటిఫికేషన్ విడుదల చేసింది.**

**మొత్తం ఖాళీలు:** 389

**పోస్టులు:** మెటీరియల్ అసిస్టెంట్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, సివిల్ మోటార్ డ్రైవర్, గ్రేడ్-2 టెలీ ఆపరేటర్, ఫైర్‌మ్యాన్, కార్పెంటర్ అండ్ జాయినర్, పెయింటర్ అండ్ డెకరేటర్, ఎంటీఎస్, ట్రేడ్స్‌మ్యాన్ మేట్

- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 20
- **వెబ్‌సైట్:** https://aocrecuritment.gov.in

**ఇండియన్ నేవీలో 10+2 (బీటెక్) క్యాడెట్ ఎంట్రీ స్కీం పర్మినెంట్ కమిషన్ కోర్సు ప్రకటన విడుదలైంది.**

**10+2 బీటెక్ సీఈఎస్**

**మొత్తం ఖాళీలు:** 36

- ఎగ్జిక్యూటివ్ బ్రాంచీ అండ్ టెక్నికల్ బ్రాంచీలో ఖాళీలు ఉన్నాయి.

**అర్హతలు:** కనీసం 70 శాతం మార్కులతో ఇంటర్ (ఎంపీసీ)తో పాటు పదోతరగతి లేదా ఇంటర్ ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి. దీంతో పాటు జేఈఈ మెయిన్-2024లో రాసి స్కోర్ సాధించిన వారు.

**ఎంపిక:** జేఈఈ మెయిన్ -2024 కామన్ ర్యాంక్ లిస్ట్ ఆధారంగా

**వయస్సు:** 2006, జనవరి 2 నుంచి 2008, జూలై 1 మధ్య జన్మించిన వారు అర్హులు.

**నోట్:** అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- ఈ కోర్సుకు ఎంపికైన అభ్యర్థులకు కేరళ

## ఇండియన్ నేవీలో...

ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో నాలుగేండ్ల బీటెక్ కోర్సులో ప్రవేశాలు కల్పించి తర్వాత ఉద్యోగవకాశాలు కల్పిస్తారు.

- ఎంపిక, స్టయిఫండ్ తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** డిసెంబర్ 20

DECEMBER 20

**వెబ్‌సైట్:** www.indiannavy.gov.in